

GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 112 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 06 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు



**సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు ● లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు ● పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం ● లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జూలై5 (సమయజ్యోతి):

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

**సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా**

**ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం**

**ఈ చ్చకు కేసీఆర్ అవసరం లేదు...నేను చాలు**

**మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్**

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు సమయజ్యోతి చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది...



## కోటింది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి**

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు. మిగతా 2లో



## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

**ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన**

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):



ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం.ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు.

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

**పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్**

న్యూఢిల్లీ,జూలై5(సమయజ్యోతి):



ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాని పెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

## ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు

## దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ

## ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన

ముంబై,జూలై5(సమయజ్యోతి):

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.



# పనివేళలను సవరించిన ప్రభుత్వం

హైదరాబాద్,జూలై5సమయజ్యోతి:

వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

## మున్సిపల్ అధికారుల తీరుపై

## కేంద్రమంత్రి ఆగ్రహం

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.




# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

## ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం

## కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్

న్యూఢిల్లీ,జూలై5(సమయజ్యోతి):

ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు- చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ ÷ఔ. ÷ఎపశశ. శ-. లో చూసుకోవాలని సూచించారు.

# దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

## ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

వరంగల్,జూలై5(సమయజ్యోతి):

మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

# అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

## చర్చటంలే ప్రెస్ క్లబ్‌లో పెడతారా

## కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్

## బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్దంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్దంగా లేడని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలించారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు... మీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క

హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

## అసెంబ్లీలో సవరణకు నిర్ణయం-అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ఆయిల్ పామ్ సాగు..పెట్టుబడి తక్కువ రాబడి ఎక్కువ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

రైతులు ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని బాల్కొండ డివిజన్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. బాల్కొండ మండలం నాగపూర్ లో ఆయిల్ పామ్ సాగు బడి పై రైతులకు అవగాహనా కల్పించారు. ఆయిల్ పామ్ దిగుబడులను మార్కెట్ తో సంబంధం లేకుండా కంపెనీల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తుందన్నారు. ఒక ఎకరం వరి సాగు నీటితో మూడెకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని, ప్రభుత్వం అందిస్తున్న డ్రిప్ సౌకర్యం, మొక్కలకు రాయితీ సౌకర్యాలను వినియోగించుకొని, రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేయాలని ఆయన కోరారు. వచ్చే సంవత్సరం నుండి ఆయిల్ పామ్ స్కీమ్ ఉండదని సబ్సిడీలు ఉండవని, ఈ సంవత్సరం రైతులు సబ్సిడీ అవకాశం ఉపయోగించుకొని లబ్ధి పొందాలని అన్నారు. కార్యక్రమంలో ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ఏరియా



మేనేజర్ సాయికిరణ్, తరుణ్, రైతులు కుస్తాపురం రాజేశ్వర్, గంగారం, సంతోష్ పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎండిసీ చైర్మన్ ఈరవత్రి అనిల్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం పార్కులో శనివారం మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తో కలిసి, వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.




# త్రిబుల్ ఐటీకి 5గురి బాల్కొండ జెడ్పి విద్యార్థుల ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

త్రిబుల్ ఐటీ బాసరకు బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇన్చార్జి హెచ్ఎం ఏం.ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. 500 కు పైబడి మార్కులు సాధించి త్రిబుల్ ఐటీ కి ఎంపికైన కోలా దినేష్(574), ఆర్.భవ్య (568), మారబోయిన అశ్వంత( 557), వైశాలి (548), నేహాళ్ (544) లను సన్మానించి, అభినందించారు.



# ట్రిపుల్ ఐటి- బాసర కు ఏడుగురు ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

పదవ తరగతిలో రాణించిన బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఏడుగురు, మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన ఆరుగురు జూనియర్ పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికవడం పట్ల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. 500 మార్కులు పైబడి సాధించి, త్రిబుల్ ఐటీ కి ఎంపికైన గంగోత్రి (571), వేంపల్లి నవతా(564), జెట్టి స్రవంతి, అశ్విని (561), అంజనీ( 563), అక్షిత, లక్ష్మి నరసింహలను సన్మానించారు.




# త్రిబుల్ ఐటీ కి 9 మంది ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

త్రిబుల్ ఐటీ బాసరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు 9 మంది ఎంపికవడం పట్ల ప్రిన్సిపల్ నరసింహ రాజు హర్ష వ్యక్తం చేశారు. 500 మార్కులకు పైబడి త్రిబుల్ ఐటీ లో ప్రవేశం సాధించిన ఏ గోపిక, ఎం అనుపమ, పి లికిత, వి శ్రీనిధి, ఎస్ శృతి, ఎమ్ సంజన, ఎం అఖిల, ఎండి ముస్కాన్, ఏ జాహ్నవి, పి కీర్తన, ఎం అవినాష్ లను సన్మానించి, అభినందించారు.



# సాయినగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

సాయినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రామచంద్రాపురం కృర్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు ప్రతి వారంలో ఒకరోజు ఉదయం 06:00 గంటలకు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రామచంద్రాపురం డివిజన్ సాయి నగర్ కాలనీ లో ఎస్ఎస్ పవన్ మల్లికార్జున్ రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి జిహెచ్ఎంసి శానిటేషన్ ఇంజనీరింగ్ ఈఈ సురేష్ డిఈ నరేందర్ ఎలక్ట్రిసిటీ ఏఈ రాజేష్ జలమండలి స్ట్రీట్ లైట్స్ రాంకీ విభాగ అధికారులు సిబ్బంది తో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు నూతన ట్రాన్స్ఫార్మర్ స్ట్రీట్ పోల్స్ కాలనీ లో ఉన్న నాలా చుట్టూ రిటైనింగ్ వాల్ రోడ్ నంబర్ 5 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్ కావాలని కాలనీ వాసులు కోరగా త్వరలోనే నిధులు మంజూరు చేయించి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు భారత్ పెట్రోల్ పంప్ వద్ద గుంతలమయం



అయ్యాయని మెయిన్ రోడ్ నుంచి కాలనీ రోడ్ వరకు రాంప్ కావాలని కోరారు వారితో సిఎం మల్లేష్ రవికిరణ్ గౌడ్ అప్పల భాస్కర్ పండరి ప్రీతి గౌడ్ శ్రీకాంత్ రెడ్డి రాజు కుమ్మరి మనయ్య నారాయణ శోభ అనిల్ కిషోర్ విజయ్ పవన్ నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో

జూలై 06

జిల్లాలోని మారుమూల అటవీ మరియు గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా మరియు మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.ఐడిఓసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్సి) సమావేశం జరిగింది. అటవీ, రెవెన్యూ, ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం 16 రోడ్డు ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, వాటిలో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరు చేయబడ్డాయి. డాక్యుమెంటేషన్ మరియు నివేదికలను పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున మిగిలిన 7 ప్రాజెక్టుల పరిశీలన వాయిదా పడింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలకు కట్టుబడి రోడ్డు కనెక్టివిటీ, విద్యుత్ మరియు ఆరోగ్య సేవలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సంబంధిత శాఖలు పరివేష్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రాజెక్టులు చేపట్టే ముందు అవసరమైన మ్యాప్‌లు, డీపీఆర్‌లను సమగ్రంగా సమర్పించాలని ఆమె సూచించారు. కడెం మండలంలోని మైసంపేట గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని కూడా ఆమె చెప్పారు. ప్రతి కుటుంబానికి మణి ప్యాకేజీ మరియు అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు



పట్టాలు అందించే ప్రక్రియ ప్రారంభించామని ఆమె చెప్పారు. పునరావాస గ్రామంలో ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారిణి నాగిని బాను, ఎఫ్‌డిఓ రేవంత్ చంద్ర, ఆర్‌డిఓ రత్న కళ్యాణి, ఆర్అండ్‌బి ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం



నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్ డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్ వెంకటేష్ ఆంజనేయులు జనార్ధన్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో

జూలై 06.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, చెట్లను నాటడంలో మరియు వాటిని రక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాఠశాల విద్యార్థులు, మహిళలు మరియు కాలనీ నివాసితులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లను నాటడం అందరి బాధ్యత మాత్రమే కాదు, వాటిని రక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని అన్నారు. మొక్కలను రక్షించడానికి, వాటికి క్రమం తప్పకుండా నీరు పోయడానికి మరియు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడానికి ట్రీ గార్డులను



ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. తరువాత, భాగ్యనగర్ మరియు శాంతినగర్ ప్రాంతాలలోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న పార్కులను అభివృద్ధి చేయాలని, పచ్చదనాన్ని పెంచాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు



అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు గర్దాసు ప్రసాద్ గుండెపోటుతో హఠన్మరణం

## ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రముఖులు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టివి9 పాత్రికేయుడు గర్దాసు ప్రసాద్(46) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో హఠన్మరణం చెందారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటుగా అభివర్ణిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సామాజిక వేదికగా ప్రకటించారు. ఎప్పుడూ నవ్వుతూ అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఇంత చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరం అని పేర్కొన్నారు. దీంతోపాటు జిల్లాలోని పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



# మావల లో విషాదం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది

ఆదిలాబాద్



జిల్లా కేంద్రం లోనే మావల సమీపంలో ఇద్దరు బాలురు మృతిచెందిన సంఘటన కలకలం రేపింది, మావల సమీపంలో నీటి కుంటలో పడి మావల కు చెందిన ఇద్దరు పిల్లలు మృతిచెందారు, స్థానికుల కథనం ప్రకారం అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి ఇలా గుంతలు చేయడం వలన వాటిలో నీరు నిల్వ చేరడం వలన పిల్లలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది అని తెలిపారు, మృతుల వివరాలు తెలవలసి ఉంది

# బాసర ట్రిబుల్ ఐటీ కి ఆవునూర్ విద్యార్థులు





సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.ఆదిత్య, పి.హారిక, బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికవడం పట్ల శనివారము పాఠశాల అధ్యాపక బృందం తోపాటు బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

సమయజ్యోతి న్యూస్ జూలై 05 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పేదింటి బిడ్డ పెళ్లికి కేసీఆర్ ప్రారంభించిన ఈ కళ్యాణ లక్ష్మి వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి ఆత్మ చైర్మన్ గొర్ల రాజు తహసిల్దార్ శ్యాంసుందర్ డి టీ హీరాలాల్ ఆర్ ఐ నూర్ సింగ్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనిందే రాజారామ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవ్వల సాయి చైతన్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి:కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం పురోగతిపై సమీక్ష

## సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్ధీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్ధిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ళ మంజూరీ పొందిన లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే – డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని, అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా, ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని వీడండి లేదంటే కఠిన చర్యలు తప్పవు

## ఏసీపీ రవికుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**



మందమర్రి పిఎస్ సిఐ కార్యాలయంలో మందమర్రి పిఎస్ పరిధిలోని రౌడీషీట్ ఉన్న వారిని పిలిపించి బెల్లంపల్లి ఏసీబీ రవికుమార్ ఆధ్వర్యంలో రౌడీ షీటర్స్ లను కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ మందమర్రి పీఎస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీట్ ఉన్నవారు తమ నేర ప్రవృత్తిని వదిలి పెట్టి సమాజంలో మంచి పౌరులుగా జీవితాలను సాగించాలని లేకపోతే చట్టపరమైన అత్యంత కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపారు. గతంలో మీరు చేసిన నేరాలను పక్కనపెట్టి మంచి ప్రవర్తనతో బ్రతకడానికి ఒక అవకాశం ఇస్తున్నామని మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే పోలీస్ చట్టపరంగా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అన్నారు. ప్రతి రౌడీషీటర్ కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నానని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాలు చేయడం వల్ల కేవలం నేరస్తులే కాకుండా వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. ఈ మంచి మాట మీరు ఆలోచించండి డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారు మీ పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తే వారూ నేరస్తులుగానే మారే ప్రమాదం ఉందని మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని అన్నారు. మీరు పూర్తిగా మారి, మంచి నడవడికతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నామని అన్నారు. మీరు చేసే మంచి పనులను కూడా ఇకపై మీ రికార్డులలో నమోదు చేస్తాం మీలో సంపూర్ణమైన మార్పు వస్తే ఉన్నతాధికారుల సూచనల మేరకు మీపై ఉన్న రౌడీ షీట్‌ను తొలగించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని అన్నారు. పరిశీలిస్తాం. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక సంఘాల జేఏసి పిలుపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**



మందమర్రి ఏరియా కేకే5 గనిపై ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9వతేదీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు కోరుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ 4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేకుండా, కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యానం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బ్రిటిష్ వాళ్లపై పోరాటాల ద్వారా 44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఈనెల 9వతేదిన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మన సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని జేఏసీ తరపున కోరుకుంటున్నామని అన్నారు. పిలుపునివ్వడం జరిగినది. ఏఐటియు, ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుకు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావును శనివారం సిద్దిపేట జిల్లా బిజెపి ఒబీసీ మోర్చా అధ్యక్షులు రుద్రోజు శివకుమార్, మీడియా కన్వీనర్ నిమ్మల దేవేందర్, ప్రధాన కార్యదర్శి యాదమరావు, నాయకులు చెంది సత్యనారాయణ, గన్నే బోయిన గణేష్, బుగ్గరాజు, డి బాపిరెడ్డి, సత్యం లతో కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# స్వయంగా రోడ్డుపై బైఠాయించి అటవీ అధికారులను వెనక్కి పంపిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## అధికారులు మాట్లాడే పద్ధతి మార్చుకోవాలి

## వెంటనే అందరికి పోడు పట్టాలు అందజేయాలి

**సమయజ్యోతి న్యూస్ జూలై 05 బజార్ హత్నూర్**

ఇచ్చొడ మండలంలోని కేశవ్ పట్నం, బాబ్జి పెట్ పోడు రైతులను అటవీ అధికారులు గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పెడుతున్న విషయం రైతులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. శని వారం బాబ్జి పెట్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వయంగా రైతులతో రోడ్డుపై బైఠాయించారు. రైతుల రోధనను విని వచ్చేది మన కేసీఆర్ ప్రభుత్వమే అందరికి పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. అటవీ అధికారులకు మాట్లాడుతూ పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించబోమని అవసరం అయితే రైతుల కోసం ఎంతకైనా తెగిస్తామని అన్నారు. వెంటనే రైతులను ఇబ్బందులు పెట్టడం మానేసి వెనక్కి వెళ్లిపోవాలని మందలించారు. అటవీ అధికారులు వినని యెడల రోడ్డుపైనే ఎమ్మెల్యే బైఠాయించారు. అనంతరం అధికారులను వెనక్కి పంపారు. తమ కోసం రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యేపై పోడు రైతులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## -ఏవో అరవింద్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరవింద్ అన్నారు. ఈ సందర్భంగా అమరచింత మండల పరిధి

చంద్రగడ్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నందకిషోర్ రెడ్డితో కలిసి క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులు వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని 11 అంకెల యూనిక్ ఐడి కేంద్ర ప్రభుత్వం ద్వారా పొందడానికి వీలుగా ఉంటుంది. ఈ ఐడి నెంబరు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అదేవిధంగా పిఎం కిసాన్ డబ్బులు పడడానికి గాను వర్తిస్తుంది. కాబట్టి భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా తప్పనిసరిగా చేసుకోవాలి. దీనికి కావాల్సిన డాక్యుమెంటు ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని అన్నారు



# నూతన మైక్ సెట్ ను వితరణ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సమయజ్యోతి ప్రతినిధి చిన్నచింతకుంట మహబూబ్ నగర్ జిల్లా.**

చిన్న చింతకుంట గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మైక్ సెట్ తడి చెత్త, పొడి చెత్త సేకరణకు ట్రాక్టర్ పై నిత్యం ఉపయోగించే మైక్ సెట్ పని చేయడం లేదని గ్రామ పంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు సి. యాకోబు ను కోరారు. అయన వెంటనే స్పందించి కొత్త మైక్ సెట్ ను వితరణ చేశారు.ఈ మైక్ సెట్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్.వెంకటేష్, ఎస్, శేఖర్, కుర్వ శంకరయ్య,జి,ఫిలోగ్,కె,గుండన్న, ఖాజా మైనోదిన్,సి, రవి, గౌస్ లు సిబ్బంది కి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సి. యాకోబు కి ధన్యవాదాలుతెలిపారు.



# ఇంటింటా జ్వర పీడితుల సర్వే

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

రూరల్ ఆదిలాబాద్ మండలం లోని అ%శీ%కోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చందా –టి గ్రామములో ర్యాఫీడ్ ఫివర్ సర్వే జరిపారు. రేకు డబ్బాలు, టైర్లు, నీటినిల్వ ప్రదేశాల నుండి మురికి నీటిని తొలగించారు. కార్యక్రమములో అ%శీ%కోలి హెల్త్ సూపర్ వైజర్స్ బొమ్మెత సుభాష్, ఆడే సురేష్, చందా హెల్త్ అసిస్టెంట్స్ నల్ల ఈశ్వర్ రెడ్డి, కె.తార, ఆశాలు, బిక్కి పార్వతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డా.జైసింగ్ రాథోడ్ను శనివారము బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తగిన సంఖ్యలో వైద్య సిబ్బంది, ఔషధాల సమీకరణ, అవగాహన కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. జై సింగ్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు.



# పాఠశాలలో ప్రెస్సెర్స్ డే

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ సెయింట్ ఎలిజిబెత్ పాఠశాలలో శనివారము కరస్పాండెంట్ మేరీ, హెచ్ఎం సుందరి ఆధ్వర్యంలో ఎల్కేజీ విద్యార్థులకు, యూకేజీ విద్యార్థులు ప్రెసర్స్ డే లో భాగంగా నృత్యాలు చేసి, గేయాలు పాడారు. మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. చిన్నారులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. కిండర్ గార్డెన్ స్లాష్ బ్యాడ్జీలతో సత్కరించారు.



# పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తా- కోటపాటి నరసింహా నాయుడు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది**

**, ఆర్మూర్ టౌన్**

రైతు జీవన ప్రమాణాలు మెరుగుపరచడాని, రైతులను సంఘటితం చేయడానికి రెండు దశాబ్దాలుగా కృషి చేసి, పసుపు బోర్డు సాధించుకున్నట్లుగా ఆర్మూర్ రైతు నాయకులు కోటపాటి నరసింహ నాయుడు, ఏటేటా జరిగే తమిళనాడులోని క్రిష్ణగిరి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తమిళనాడు రాష్ట్రం ఈరోడు సేలం, సిరిపూర్, కోయంబత్తూర్, కరూర్, ధర్మపురి, క్రిష్ణగిరి జిల్లాల రైతులకు మేలు జరిగే విధంగా పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని రైతులకు భరోసా ఇస్తున్నట్లు ప్రకటించారు. రైతులు తమిళనాడు రైతులను ఆదర్శంగా తీసుకొని తమ డిమాండ్లను సాధించుకోవాలని కోటపాటి పిలుపునిచ్చారు. కెఎం



రామాగౌండర్ తో పాటు వెంకటేష్, వేణు, హనుమంత రాజ్, పెరుమాల్, అశోక్ కుమార్, సుబ్రహ్మణ్య రెడ్డి పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శనివారము బి ఆర్ఎస్ నాయకులు, ముగ్గురు బాధితులకు సుమారు 45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు డాక్టర్ ప్రసాద్, సాగర్ యాదవ్, గాండ్ల రాజేష్, సయ్యద్ ఫయాజ్ అలీ, ఎం ఏ షాహిద్, కన్న పోశెట్టి, చిన్న బాల రాజేశ్వర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి పునాది బిల్లు చెల్లింపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూరు ఎఎంసి కార్యాలయంలో శనివారం మునిసిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ చైర్మన్ సాయిబాబా చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మొదటి దఫా బిల్లు మొత్తాన్ని అందజేశారు. పట్టణం 24 వ వార్డులో పునాది పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నెమలి మంజుల బ్యాంకు ఖాతాలో ఒక లక్ష జమ కావడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చొరవ తీసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆకుల రాము, ఇట్టేడి నర్సారెడ్డి, బారాడ్ రమేష్, శాల ప్రసాద్, భుపేందర్, చిట్టి పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు మెగా జాబ్ మేళా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లాలో హెచ్ సీఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బీఈఈ ప్రోగ్రామ్ కొరకు 2024 - 2025, సంవత్సరం ఎంపీసీ,ఎంఈసీ,సీఈసీ/బైపీసీ ఒకేషనల్ కంప్యూటర్స్ లో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు జూలై 11న శుక్రవారం రోజున ఉదయం 9గంటలకు “తెలంగాణ గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల బాలుర ఆదిలాబాద్” లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాజార్షి షా శనివారం ఈ ప్రకటన లో తెలిపారు.ఆదిలాబాద్ జిల్లాలో గతంలో 40 కి పైగా విద్యార్థులు హెచ్ సీఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు.దీనిలో భాగంగా జూలై 11న జిల్లా లోని అర్హత గల ప్రతి ఒక్క విద్యార్థినీ,విద్యార్థి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్,హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ,ప్రభుత్వ రంగ మరియు ప్రవేట్ కళాశాలలో ఎంపీసీ,ఎంఈసీ,సీఈసీ/ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను,60% మాథమెటిక్స్ (గణితం) లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,(2) ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు,(3) ఆధార్ కార్డు నకలు,(4)ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803/ 7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.



# బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన బాలికలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

టెన్త్ లో రాణించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.మైథిలి, జి.అశ్విని బాసరా త్రిబుల్ ఐటీ కి ఎంపిక కాగా వారిని పాఠశాల హెచ్ఎం రవీందర్, అధ్యాపకులతో కలిసి సన్మానించి అభినందించింది.





# చిన్న వర్షం... పెద్ద నిర్లక్షం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

మున్సిపాల్ కార్యాలయ కుత వేటు దూరంలో డ్రైనేజ్ పై నిర్మించిన షెడ్లు చిన్న వానకే రోడ్డు జలమయం వినాయక చౌక్ సమీపంలోని మునిసిపల్ కార్యాలయం సమీపంలో కొందరు వ్యాపారులు మురుగు నీటి కాల్వలపైన షెడ్లు నిర్మించడం వలన చిన్న వర్షానికే రోడ్లు పూర్తిగా జలమయం అయ్యాయి, ఈ ఆక్రమణలు రోజు అటుగా వెళుతున్న మునిసిపల్ కార్యాలయం అధికారులకు కనపడుతున్న పట్టించుకోవడం లేదని, పలువురు కాలని వాసులు పాదచారులు పేర్కొన్నారు



# ప్రభుత్వ నకిలీ పత్రాలు,స్టాంపులు తయారు చేస్తున్న కుంభకోణం గుట్టురట్టు

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## తండ్రి కొడుకుల పై కేసు నమోదు,ఒకరి అరెస్ట్ విచారణ.

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**




ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పలు శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు,నకిలీ స్టాంపులు తయారు చేస్తున్న తండ్రీకొడుకుల పై జిల్లా పోలీస్ యంత్రాంగం పక్క సమాచారంతో దాడి చేసి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు.నిందితుల వివరాల్లోకి వెళితే ఏ1) లద్వే రాహుల్ కుమార్ (34) %ం/శీ% లద్వే బద్రీనాథ్,శాంతినగర్ ఆదిలాబాద్.(పరారీ).,ఏ2) లద్వే బద్రీనాథ్ %ం/శీ% గజానంద్ శాంతినగర్ ఆదిలాబాద్.(అరెస్టు). ఏ1 లద్వే రాహుల్ కుమార్ గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ శాఖలకు సంబంధించినటువంటి పత్రాలను స్టాంపులను నకిలీవి సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో గత రాత్రి ఇంటి పై దాడి చేసి పలు పత్రాలను,స్టాంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ కు సంబంధించినటువంటి సర్వే నెంబర్ 170 లోని ప్లాటు పత్రాలను మండల రెవెన్యూ అధికారి కేటాయించినట్లుగా పత్రాలను సృష్టించడం,మున్సిపాలిటీ కి సంబంధించినటువంటి ట్రేడ్ లైసెన్స్ పత్రాలను సృష్టించడం,పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి ఆర్టీవో వాహన రిలీజ్ పత్రాన్ని సృష్టించడం,ఆధార్ కార్డులను నకిలీ వి సృష్టించడం,గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బిల్డింగ్ పర్మిషన్లను సృష్టించడం,మున్సిపల్ కౌన్సిల్ ద్వారా 1991వ సంవత్సరం లో ఇతరులకు కేటాయించి నట్టుగా ఉండే నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించడం.వివిధ హాస్పిటల్ కి సంబంధించినటువంటి నకిలీ డాక్యుమెంట్లను స్టాంపులను తయారుచేసి ప్రభుత్వం ద్వారా లబ్ధిని పొందడం,నకిలీ బర్త్ సర్టిఫికెట్లు,డెత్ సర్టిఫికెట్లను సృష్టించడం,ఆర్టీవో ద్వారా వెహికల్ రిలీజ్ సర్టిఫికెట్లను సృష్టించడం,నకిలీ వివాహ సర్టిఫికెట్లను సృష్టించడం,మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్మెంట్స్ సర్వీసెస్ ద్వారా నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు సృష్టించడం జరిగిందని తెలిపారు.వీరి వద్ద నుండి నకిలీ స్టాంపులు,స్టాంపులను తయారుచేసే రసాయనాలు,ఎక్రే పేపర్లు,స్టాంపుల పరికరాలు,కంప్యూటర్,హార్డ్ డిస్క్ లు,వివిధ జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించినటువంటి తయారు చేసిన నకిలీ స్టాంపులు,అధికారుల సంతకాలతో కూడిన నకిలీ స్టాంపులు,నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పత్రాలను సృష్టించి నిజమైన భూ యజమానులకు మరియు నకిలీ యజమానులకు మధ్య గొడవలు వచ్చే విధంగా పత్రాలను సృష్టించడం జరిగిందని తెలిపారు.నకిలీ పత్రాల ద్వారా ప్రభుత్వ స్కీములలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి అదే విధంగా ప్రభుత్వ స్థలాలను నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారి వివరాలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.డాక్యుమెంట్ రైటర్ ముసుగులో ఫేక్ పత్రాలను సృష్టించిన వీరిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.దర్యాప్తులో పూర్తి వివరాలను విశ్లేషించి కుంభకోణంలో ఇతర వ్యక్తుల పాత్ర పై విశ్లేషణ జరుగుతుందని తెలిపారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఫేక్ పత్రాల ద్వారా లబ్ధి పొందిన వారిపై తగు చర్యకు తీసుకోబడతాయని తెలిపారు.ఈ కుంభకోణం బట్టబయలు లో కీలక పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి,వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది భూ అక్రమార్కులపై కేసు నమోదు ఐదుగురి అరెస్ట్,రిమాండ్

## - డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



భూ అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్న ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం.బాధితులు ఎలాంటి సమస్యలున్నా జిల్లా పోలీసులకు సంప్రదించాలంటున్నారు.పత్రాల ఫోర్జరీ,దోపిడి రాకెట్ నిర్వహించే ముఠా సభ్యులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు అలాగే నిందితులకు సహకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్,రెవెన్యూ ఆఫీసర్ల పై చర్యలు తీసుకుంటున్నట్లు శనివారం పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.మావాలా పోలీసులు భారీ భూ కుంభకోణం గుట్టురట్టు చేసి,ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.నిందితుల వివరాలు: ఏ1) పైక్ రావు ఆనంద్,తండ్రి పైక్ రావు సాహెబ్ రావు,32 సంవత్సరాలు,వృత్తి వ్యాపారం.,ఏ3) సద్దాం హుస్సేన్ అలియాస్ సద్దాం,తండ్రి సమద్ చౌష్,32 సంవత్సరాలు,వృత్తి డ్రైవర్.,ఏ4) షేక్ షాదుల్లా,తండ్రి షేక్ రసూల్,49 సంవత్సరాలు,వృత్తి వ్యాపారం.,ఏ5) బోడకుంట రాజు,తండ్రి రాజేశ్వర్,38 సంవత్సరాలు,వృత్తి మాసన్,ఏ6) అజీముద్దీన్ అలియాస్ షేక్ అజీముద్దీన్,తండ్రి షేక్ నిజాముద్దీన్,35 సంవత్సరాలు.పరారీలో ఏ2(సంతోష్ ఎంపీటీసీ),ఏ7 (మనోహర్),ఏ8(షాబానా బేగం),మరియు ఏ9 (హీనా అంజుమ్). జిల్లా డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఖానాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా,ఫోర్జరీ మరియు బెదిరింపుల రాకెట్ను మావాలా పోలీసులు ఛేదించారన్నారు.భూమి పత్రాలను ఫోర్జరీ చేసి,ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి,డబ్బు డిమాండ్ చేస్తూ నిజమైన ఆస్తి యజమానులను బెదిరిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. 2009లో శ్రీమతి జనకొండ పోసాని కొనుగోలు చేసిన ప్లాట్లను నిందితులు తప్పుడు పత్రాలతో ఆక్రమించారని,మున్సిపల్ అధికారులను మోసం చేసి ఇంటి నంబర్లను పొందారన్నారు.జూలై 17, 2023న ఫిర్యాది నుండి ?1,00,000 వసూలు చేసి,తప్పుడు ప్రభుత్వ భూమి పత్రాలను అప్పగించారు.ఈ ముఠా ఖాళీ ప్లాట్లను గుర్తించి,నకిలీ పత్రాలు సృష్టించి "సులభంగా డబ్బు సంపాదించడం" అలవాటు చేసుకున్నారని విచారణలో తేలిందన్నారు.పోలీసులు దర్యాప్తు చేసి,తప్పుడు ఇంటి నంబర్లు,ప్రభుత్వ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను ధృవీకరించారు.జూలై 4,2025న ఐదుగురు నిందితులను (పైక్ రావు ఆనంద్,సద్దాం,షేక్ షాదుల్లా,బోడకుంట్ల రాజు,షేక్ అజీముద్దీన్) అరెస్టు చేయగా,వీరంతా నేరాన్ని అంగీకరించారన్నారు.అరెస్టు అయిన నిందితులను 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్కు తరలించారు.మిగిలిన నలుగురు నిందితులు (సంతోష్ ఎంపీటీసీ,మనోహర్,షబానా బేగం,హీనా అంజుమ్) పరారీలో ఉండగా,వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఇటువంటి మోసపూరిత కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్లాట్ హౌస్ నెంబర్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుదర్శన్,రెవెన్యూ ఆఫీసర్ జాదవ్ కృష్ణ లపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మావల ఎస్ హెచ్ ఓ సీఐ స్వామి,ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

## మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):**

కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

## రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):**

ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్‌వో, వీఆర్‌ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

# కరీంనగర్ లో జగన్నాథ రథయాత్ర..

## సందర్శించిన బండి సంజయ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

హిందూ సమాజం సంఘటితంగా ఐక్యంగా ఉండాలని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన కరీంనగర్ పట్టణంలో జగన్నాథ రథయాత్ర సందర్భంగా దేవతామూర్తులను సందర్శించి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జగన్నాథ రథయాత్ర కరీంనగర్లో భక్తజనరంజకంగా కొనసాగుతుందని, వేలాదిమంది ఉత్సాహంగా భక్తులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. దేశంలో పహల్గాం ఘటన అనంతరం మతం పేరు అడిగి మారణ హోమం సృష్టించారని, దీనికి కనివిని ఎరగని రీతిలో సింధూర్ తో తగిన గుణపాఠం చెప్పామని అన్నారు. హిందూ సమాజం మొత్తంగా సంఘటితంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.



# పెండింగ్ ఉన్న పెన్షన్ మంజూరు చేయాలి

## తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన అధ్యక్షుడు బి. కృష్ణ

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

వికలాంగుల పెండింగ్ పెన్షన్ మంజూరు చేయాలని వికలాంగుల మండల అధ్యక్షుడు బి.కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు వికలాంగులు సంఘం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ %ఖీఝఅష్ట్రఱంవ% కృష్ణ మాట్లాడుతూ 2నెలలు పెండింగ్ లో ఉన్న పెన్షన్లు మంజూరు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

## వరుసగా ఢీకొన్న బస్సులు

**శ్రీనగర్,జూలై5(సమయజ్యోతి):**

అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# విశాకలో కొకైన్ కలకలం

**విశాఖపట్టణం,జూలై5(సమయజ్యోతి):**

విశాఖ నగరంలో డ్రగ్స్ కలకలం రేపాయి. 25 గ్రాముల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10 లక్షలు నుంచి రూ.15 లక్షలు ఉంటుందని అంచనా. దీని విక్రయానికి పాల్పడుతున్న దక్షిణాఫ్రికాకు చెందిన థామస్, విశాఖకు చెందిన అక్షయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.3.6 లక్షల నగదు, కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయండి

## ఆరు నెలలు దాటినా చిత్తశుద్ధి ఏదీ

## సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ లేఖ

**హైదరాబాద్,జూలై5(సమయజ్యోతి):**

ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని .రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ-లను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీ-లు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీ-ల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీ-ని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రులు

**కోరుట్ల జులై 05:-సమయజ్యోతి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హెూమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు.

ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది.

వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.

గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు. అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# మసూద్ అజహర్, హాఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

## మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి

## పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు

**లాహోర్,జూలై5సమయజ్యోతి:**

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్ధాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కుడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హాఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కుడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూఢిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.



# కోటింది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

**హైదరాబాద్,జూలై5సమయజ్యోతి:**

అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.



# యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

## స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

**యాదగరిగుట్ట,జూలై5సమయజ్యోతి:**

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

# రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

## ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన

## త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

**హైదరాబాద్,జూలై5సమయజ్యోతి:**

పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు- అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ

**హైదరాబాద్,జూలై5సమయజ్యోతి:**

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

# నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి

**అదిలాబాద్,జూలై5సమయజ్యోతి:**

ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- వెల్లడించారు.

# వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

## ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత

**భోపాల్,జూలై5సమయజ్యోతి:**

దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

# అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం

## క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్

**కోల్‌కతా,జూలై5సమయజ్యోతి:**

టీమ్ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.

# టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

## 24మంది మృతి .. 30మంది బాలికల గల్లంతు

**న్యూయార్క్,జూలై5సమయజ్యోతి:**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లం తయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

## జూలై5న రచయిత జయంతి

**విజయవాడ,జూలై5సమయజ్యోతి:**

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞాన్‌పీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.



# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

## నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ

**అమరావతి,జూలై5సమయజ్యోతి:**

చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

# ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

## రోజూ ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు
## వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని

**విజయవాడ,జూలై5సమయజ్యోతి:**

టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్‌ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్‌ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు. కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ ఇటీవల జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉన్న ఓ వైసీపీ నేత ఇంట్లో వంశీని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని ఆత్మీయంగా కలిసి పరామర్శించారు. అలాగే, వంశీ ఆరోగ్యంపై ఇరువురు నేతలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్నినాని మధ్య కొంతసేపు పలు అంశాలపై చర్చలు జరిగాయి. వంశీతో పాటు-, అన్ని కేసుల్లో అరెస్టయిన ఆయన అనుచరులను కూడా కొడాలి నాని పరామర్శించారు. ఈ ఉదయం కోర్టు విధించిన షరతుల మేరకు గుడివాడ, గన్నవరం పోలీస్ స్టేషన్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ సంతకాలు చేశారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

-శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు

-వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన

-2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం

-పశు సంవర్థక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

-క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ

-జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్







**విజయవాడ,జూలై5సమయజ్యోతి:**

ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజక వర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ద పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవస రమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాస రావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభి రామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజక వర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశర చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమా వేశాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూ నిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకోవడం జరిగిందని.. వాటిని చేరుకు నేందుకు ప్రజాప్రతినిధులు, అధి కారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమ న్వయంతో పనిచేయనున్నట్లు- వివ రించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు- తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు- తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

-స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం

-ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు

-నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

-పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ

ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ

-కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు

-చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డీఎ సమావేశంలో ఆమోదం




**అమరావతి,జూలై5సమయజ్యోతి:**

రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్‌ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ- సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అను బంధంగా 10వేల మంది సామర్థంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయిం చారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీ రాములు, అల్లూరి సీతా రామ రాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం

అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం ఇచ్చింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది.

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్ప డుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయ కుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతిం టున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవు తున్నాయి. ప్రజా స్వామ్యంలో రాజకీయ నాయకులను మేప డానికి అవు తున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తు న్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయ డంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్ర మాలు వెలుగు చూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవు తున్నారు. అత్యా చారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగి పోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వడంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటు బూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టు బడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫల మయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ద కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవ సరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుం టున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలా మంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలి పోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయిం చరు. చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలే దంటూనే... నిబం ధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసు కుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధి స్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేక పోవడం తో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగ ళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెంది నవిగా పోలీసులు చెబు తున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొ రేషన్‌తో ఒప్పందం కుదుర్చు కుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గ దర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవస రాలకు అనుగుణంగా మార్చాలి.

# హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి

## -నేడు తొలి ఏకాదశి పర్వదినం




హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని 'శయనైకాదశి' అని, 'హరి వాసరం', 'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగా.. ఈ పండగ విశిష్టత, పూజా విధానం గురించి తెలుసుకుందాం..ఒక ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశి ' గా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది. ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా.. శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా.. తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట.నాటి నుంచి ఆమె 'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణు సాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు, మాంధాత, తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు.చఏకాదశి పర్వదినాన ఏం చేయాలి?చఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు.తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతే కాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత.వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

# ప్రజాసేవకుడు, బాబూ జగ్జీవన్ రామ్

## నేడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

భారత ప్రజలకు లభించిన 'అన్మోల్ రతన్' (అమూల్య రత్నం) అని కితాబు పొందిన ప్రజాసేవకుడు, బాబూ జగ్జీవన్ రామ్. పండిట్ నెహ్రూ నుంచి కార్య దక్షుడిగా మన్ననలను పొంది, అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను, నవభారత నిర్మాణంలో ఉదాత్తమైన పాత్ర నిర్వహించిన జగ్జీవన్ రామ్, 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంప తులకు జన్మించారు. అప్పటి ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యవివాహం జరిగింది. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొందారు. చదువుకునే రోజుల్లో మదన్ మోహన మాలవ్యా, పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం ఏర్పడింది. విద్యాభ్యాసం ముగిసిన తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1933లో భార్యా వియోగం జరగడంతో, 1935లో సంపన్న కుటుంబానికి చెందిన 'ఇంద్రాణి'ని వివాహం చేసుకున్నారు. బిహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారు. బిహార్‌లో భూకంపం సంభవించి నప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. డాక్టర్ రాజేంద్రప్రసాద్, టక్కర్ బాబాల ఆశీర్వాదంతో రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి నాటి శాసనసభకు ఎన్నికయ్యారు.

1935 ఇండియా చట్టం కింద రాష్ట్రాల్లో మంత్రివర్గాలు ఏర్పడినప్పుడు బిహార్ రాష్ట్ర మంత్రివర్గంలో ఆయన మొదటిసారి పార్లమెంటరీ కార్యదర్శి అయ్యారు. 1937లో బిహార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా పనిచేశారు. వ్యష్టి సత్యాగ్రహంలో పాల్గొని హజారిబాగ్ జైల్లో ఉన్నప్పుడు ఆయనకు జయప్రకాశ్ నారాయణ్‌తో పరిచయం ఏర్పడింది. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్, జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చు కున్నారు. 1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1947లో అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొని తిరిగి వస్తుండగా, బస్రా సమీపంలో ఆయన ప్రయాణం చేస్తున్న విమానం ప్రమా దానికి గురైంది. తీవ్రంగా గాయ పడిన ఆయన నెల రోజులపాటు (బి టీ ష్ సై ని క్ ఆసుపత్రిలో చి కి త్స పొందారు. ఆ తర్వాత 1948లో హైదరాబాద్ లో జరిగిన దళిత వర్గాల వం వ ే న భ ్ కం ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారు. తదనంతరం వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరి త విప్లవానికి కారణ భూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి వీలుగా "భరత ఆహార సంస్థ" (ఎఫ్‌సిఐ), సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పా టు చేశారు. నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయి. 1967లో వ్యవసాయశాఖకు మారారు. కిద్వాయ్ తర్వాత వ్యవసాయశాఖను సమర్థవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారు. కాంగ్రెస్ రెండుగా చీలినప్పుడు ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ




1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. తర్వాతికాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారు. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం కలిగిన నాయకులు. 1977, మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి గత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారు. రామ్‌కు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. అలుపెరుగని తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానికి ఇక సెలవంటూ, 1986, జులై 6న ఈ లోకాన్ని వీడారు.

# నేడు అంతర్జాతీయ ముద్దు దినోత్సవం




అంతర్జాతీయ ముద్దు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పంతొమ్మిదవ శతాబ్దంలో, ముద్దు రోజు గ్రేట్ బ్రిటన్లో కనుగొనబడింది, కానీ రెండు దశాబ్దాల క్రితం ఈ సెలవుదినం ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. ఈ రోజున, భూమిలోని ప్రతి నివాసి ముద్దులో అన్ని వెచ్చని భావాలను వ్యక్తపరచగలడు. ముద్దు అనేది ఒక ఆనందకరమైన అనుభవమని, సాన్నిహిత్యాన్ని వ్యక్తీకరణ చేస్తుందని తెలియజేయడంకోసం ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. ప్రేమికుల దినోత్సవం మాదిరిగా ఈ దినోత్సవం అంతగా ప్రాచుర్యం పొందలేదు.ముద్దు అనేది మానవ ఎమోషన్. ఎదుటివారిపై తమను ఉన్న ప్రేమను వ్యక్తం చేయటానికి ముద్దు పెడుతుంటారు. భార్యాభర్తలు, ప్రేమికులు, స్నేహితుల మధ్య అనోత్యను పెంచేందుకు ముద్దు ఒక అద్భుతమైన సాధనం. యునైటెడ్ కింగ్‌డమ్‌లో మొదలైన ఈ దినోత్సవం 2000లో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రేమికుల దినోత్సవ వారంలో ఫిబ్రవరి 13న కూడా ఈ ముద్దు దినం జరుపుకుంటారు. ముద్దు పెట్టుకోవడం కేవలం లైంగిక చర్యకు, ఇతర కార్యకలాపాలకు ముందడుగుగా కాకుండా, మానవ బంధాలను మరింత బలపరచేందుకు ముద్దు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఒకరి ఒకరికి ఇచ్చే ముద్దు వారి మధ్య ఆత్మీయానుబంధాలను పెంచేదిగా ఉంటుంది.

# అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్





ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చుర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు. 19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరఫున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు.జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ ఓపెనర్ జాక్ క్రౌలీని పెవిలియన్‌కు పంపించాడు. జో రూట్, బెన్ స్టోక్స్ వంటి దిగ్గజ బ్యాట్స్‌మెన్ వికెట్లను టపా టపా పడగొట్టాడు. హైదరాబాద్ కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ షోయబ్ బషీర్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్‌లను కూడా తన ప్రదర్శనతో మోకరిల్లేలా చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు బోర్డులో 587 పరుగులు నమోదు చేయడం ద్వారా భారత జట్టు మ్యాచ్‌పై తన పట్టును బలోపేతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగినప్పుడు, వారు కేవలం 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు. అయితే, హ్యారీ బ్రూక్ , జేమీ స్మిత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను తిరిగి ట్రాక్‌లోకి తెచ్చారు. ఇంగ్లీష్ జట్టు 407 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో రోజు ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. నాల్గవ రోజు వారు బ్యాటింగ్‌కు దిగినప్పుడు, ఇంగ్లాండ్‌కు భారీ లక్ష్యాన్ని అందించడమే వారి లక్ష్యం.

## చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లో భారత్ అండర్ 19 జట్టు తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్రను లిఖించాడు. యూత్ వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ బ్యాటర్ కమ్రాన్ గులామ్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. 2013లో ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కమ్రాన్ గులామ్ 53 బంతుల్లో శతకం సాధించాడు. తాజాగా 52 బంతుల్లో వైభవ్ సూర్యవంశీ సెంచరీ బాది ఈ 12 ఏళ్ల రికార్డ్‌ను అధిగమించాడు. భారత్ తరపున రాజ్ అంగద్ బవా.. ఉగాండపై 69 బంతుల్లో సెంచరీ చేశాడు. వైభవ్ తాజా శతకంతో ఈ రికార్డ్ కూడా బద్దలైంది.ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఈ ఫీట్ సాధించాడు.

# ఇంగ్లాండ్ 407 ఆలౌట్.. భారీ ఆధిక్యంలో భారత్



ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. శుక్రవారం మూడోరోజు ఓవర్ నైట్ స్కోరు 77/3 తో ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 89.3 ఓవర్లలో 407 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్ కు 180 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (6/70) ప్రధాన పేసర్ గా ముందుండి జట్టును నడిపించి, హైయ్యెస్ట్ వికెట్లు తీశాడు. ఇప్పటికే వికెట్ క్షీణిస్తుండటంతో నాలుగో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారనుంది. దీంతో వీలైనంత త్వరగా పరుగులు సాధించి, ఇంగ్లాండ్ కాస్త భారీ టార్గెట్ ను నిర్దేశించ గలిగితే, ఇండియాకు విజయం దక్కవచ్చని తెలుస్తోంది. ఓవర్ నైట్ స్కోరు తో శుక్రవారం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ కు సిరాజ్ డబుల్ షాకిచ్చాడు. ఆట ఆరంభంలోనే జో రూట్ (22), కెప్టెన్ బెన్ స్టోక్స్ ను డకౌట్ చేశాడు. దీంతో 84 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్ కి వచ్చిన స్మిత్.. హేరీ బ్రూక్ (234 బంతుల్లో 158,17 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగి, సత్ఫలితాన్ని సాధించారు. వికెట్లు కోల్పోయినా వేగంగా పరుగులు రాబట్టారు. ముఖ్యంగా స్మిత్ దూకుడుగా ఆడుతూ లంచ్ లోపే 80 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. కాసేపటికే బ్రూక్ కూడా సెంచరీని పూర్తి చేసుకున్నాడు. లంచ్ తర్వాత మొత్తం సెషన్ ఆడి, భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. టీ విరామం వరకు బ్యాటింగ్ చేశారు. అయితే ఆరో వికెట్ కు 303 పరుగులు జోడించాక, ఆకాశ్ దీప్ మ్యాజిక్ డెలివరితో బ్రూక్ ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదింపాడు..స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని లోటును పూరిస్తూ, అనుభవం గల బౌలర్ గా సిరాజ్ జట్టును ముందుండి నడిపించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ టెయిల్ ను త్వరగా పెవిలియన్ కు పంపడంతో భారత్ కు భారీ ఆధిక్యం దక్కింది. అంతకుముందు క్రిస్ వోక్స్ (5)ను ఆకాశ్ దీప్ స్లిప్ క్యాచ్ ద్వారా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్.. వరుసగా బ్రైడెన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ లను డకౌట్లు చేసి ఫైఫర్ తో పాటు ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఆకాశ్ దీప్ నాలుగు వికెట్లతో రాణించాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లోని పది వికెట్లను ఈ ఇద్దరు పేసర్లే తీయడం విశేషం. మరో ఎండ్ లో నాటౌట్ గా నిలిచిన స్మిత్.. అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఇంగ్లాండ్ వికెట్ కీపర్ గా రికార్డులకెక్కాడు. ఓవరాల్ గా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో ఆరుగురు బ్యాటర్లు డకౌట్ కావడం విశేషం. ఇక తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

# స్మిత్, బ్రూక్ సెంచరీల మోత



ఎడ్జ్‌బాస్టన్ టెస్టు తొలి ఇన్నింగ్స్?లో భారత్?కు ఇంగ్లాండ్ ధీటుగా బదులిస్తోంది. మూడో రోజు టీ బ్రేక్ సమయానికి 355-5తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. యంగ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్ (140), జేమీ స్మిత్ (157) క్రీజులో ఉన్నారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటు స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే సెంచరీల కూడా పూర్తి చేసుకున్నారు. దీంతో స్మిత్, బ్రూక్ అరుదైన రికార్డులు సాధించారు.24ఏళ్ల స్మిత్? ఈ మ్యాచ్?లో అదిరే ఘనత సాధించాడు. స్టోక్స్ ఔట్? అయ్యాక క్రీజులోకి వచ్చిన స్మిత్ దూకుడుగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలతో టీమ్‌ఇండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 80 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. ఇందులో 17 ఫోర్లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్ హిస్టరీలో ఇంగ్లాండ్? తరపున వేగవంతమైన శతకం బాదిన మూడో బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు. ఈ లిస్ట్?లో గిల్?బెర్ట్ జెసిప (76 బంతుల్లో), జానీ బెయిర్ స్టో (77 బంతుల్లో) సెంచరీలు నమోదు చేశారు.అలాగే ఇంగ్లాండ్ వికెట్ కీపర్ భారత్?పై టెస్టుల్లో సెంచరీ చేయడం గత 14ఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. 14ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియాపై సెంచరీ బాదిన బ్యాటర్?గా కీపర్ స్మిత్ ఘనత సాధించాడు. చివరిసారిగా భారత్?పై 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్ (103 పరుగులు) సెంచరీ నమోదు చేశాడు. స్మిత్? మాత్రమే కాదు ఈ ఇన్నింగ్స్?లో బ్రూక్ సైతం సూపర్ ఇన్నింగ్స్?తో ఆకట్టుకున్నాడు. అతడు కూడా సెంచరీ బాదాడు. తన కెరీర్?లో ఇది అతడికి తొమ్మిదో శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలోనే బ్రూక్ టెస్టుల్లో 2500 పరుగులు పూర్తి చేసుకన్నాడు. 44 ఇన్నింగ్స్?ల్లో బ్రూక్ 2832 బంతుల్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. దీంతో ఇంగ్లాండ్ తరపున అత్యంత వేగంగా (బంతుల పరంగా) 2500 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు.అలాగే ఇంగ్లాండ్ తరపున అత్యంత వేగంగా 9 సెంచరీలు బాదిన మూడో బ్యాటర్?గానూ నిలిచాడు. బ్రూక్ 44 ఇన్నింగ్స్?లో ఈ ఘనత సాధించాడు. ఈ లిస్ట్?లో బ్రూక్ కంటే ముందు డెనిస్ కామ్ప్?టన్ (37), సట్?క్లిఫ్ (43) ఉన్నారు. ఓవర్?నైట్ స్కోర్ 77-3తో మూడో రోజు ఇన్నింగ్స్? ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలుత తడబడింది. తొలి సెషన్?లో ఒకే ఓవర్?లో వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. సిరాజ్ సంధించిన 22వ ఓవర్లో మూడో బంతికి సీనియర్ బ్యాటర్ జో రూట్ (22) క్యాచౌట్ కాగా, ఆ తర్వాత బంతికే కెప్టెన్ బెన్ స్టోక్స్ (0) పెవిలియన్ చేరాడు. దీంతో ఇంగ్లాండ్ 84-5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్మిత్?తో కలిసి బ్రూక్ అద్భుత భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ ఇద్దరూ టీ బ్రేక్ సమయానికి 271లి పార్ట్?నర్?షిప్ నమోదు చేశారు. ఈ క్రమంలో స్మిత్ 144 బంతుల్లోనే 150 పరుగులు పూర్తి చేశాడు. ఈ జోడీని విడగొట్టకుంటే ఇంగ్లాండ్ భారీ స్కోర్ చేయడం ఖాయం!

# ఉత్కంఠ పోరులో భారత మహిళల జట్టు పరాజయం

## ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం

ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.భారత బ్యాటర్లలో ఓపెనర్లు స్మృతి మంధాన(49 బంతుల్లో 56) అర్థ శతకం బాదగా.. షఫాలీ వర్మ(27 బంతుల్లో 47) చెలరేగిపోయింది. జెమీమా రోడ్రిగ్స్(20), హర్మన్ ప్రీత్ కౌర్(23) పరుగులు చేశారు. టీమిండియా ఇప్పటికే రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుని ఉండేది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ ఫైలర్ రెండు వికెట్లు తీయగా.. ఎకిలిస్టోన్, వాంగ్ తలో వికెట్ సాధించారు. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 ఈ నెల 9న మాంచెస్టర్ వేదికగా జరగనుంది



# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్




కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం

## అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం



తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాథ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.

# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

## రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్



కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్‌విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీవాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింతపెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్‌డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించిమాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటేఅందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మాఅమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించిఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమవిడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్య రాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్‌కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్‌నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకాసంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసేఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదలపట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేంగౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.




# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు.

# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685